# SCNM GOVT. DEGREE COLLEGE, NARAYANPET

## DEPARTMENT OF HISTORY

## STUDENT STUDY PROJECT RECORD

## 2022-2023

SIGNATURE OF THE LECTURE

PRINCIPAL

PRINCIPAL
Sri Chittem NarsiReddy
Memorial Govt. Degree College
NARAYANPET - 509 210
Narayanpet Dist. T.S.

# SCNM GDC NARAYANPET

# PROJECT SUBMISSION REPORT

# DEPT: HISTORY

# 2022-2023

This is to inform that a student study project titled "INDUS VALLEY CIVILIZATION" has been carried by our students out on behalf of the Department of History and submitted to the head of institute SCNM GDC, NARAYANPET.

SUPERVISOR

(L.RAMESH GOUD)

HOD

Principal

PRINCIPAL
Sri Chittem NarsiReddy
Memorial Govt. Degree College
NARAYANPET - 509 210
Narayanpet Dist. T.S

SCNM GOVT. DEGREE COLLEGE, NARAYANPET

DEPARTMENT OF HISTORY

PROJECT REPORT

ON

# INDUS VALLEY CIVILIZATION


THE RESEARCH ASPIRENTS

1. ANURADHA

2. NAGESHWARI

UNDER THE GUIDENCE OF

L.RAMESH GOUD


A STUDY ON ASSESSMENT AND ANALYSIS

INDUS VALLEY CIVILIZATION

Student Name :- L. Anuradha

Roll Number :- 230330561292054

Group :- B.A (H.E.P) 1st Year



Student Name :- Nageshwari

Roll Number :- 230330561291025

Group :- B.A (H.E.P) 1st Year.



# ଉପସଂହାର

# సింధు లోయ నాగరికత - వైదిక సంస్కృతులు

సింధు లోయ నాగరికతను భారతదేశ చరిత్రలో అతి ప్రాచీనమైన, పరిపక్వమైన నాగరికతగా పేర్కొనవచ్చు. ఇది సింధు నదీ లోయ ప్రాంతాల్లో మొదలై క్రమేణా భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించింది.




సింధు, దాని ఉపనదులైన చీనాబ్, జీలం, రావి, సట్లెజ్, బియాస్ నదులు ప్రవహించే, సింధు ప్రాంతాల్లో వాటికి వ్యవసాయాభివృద్ధికి వరాల కేంద్రం. ఇక్కడ సుమారు క్రీ.పూ. 3000 పూర్వయుగంలో మానవులు తమ నివాసాలను ఏర్పరుచుకోవడమే కాకుండా, ఈ ప్రాంతంలోని మెసొపొటేమియా (టైగ్రిస్-యూఫ్రటీస్), నైలు, యాంగ్జీ (చైనా) నాగరికతల లాగా పట్టణాలను అభివృద్ధి చేసి, నగర నాగరికతకు పునాదులు వేశారు.

దురదృష్టవశాత్తు ఈ సుదీర్ఘ చరిత్రను గుర్తుపెట్టుకుని దాని ఘనతలను గురించి చెప్పుకునే వాళ్ళు లేకపోవటంతో 20 వ శతాబ్దం వరకు దీని గురించి ఎవరికీ తెలియలేదు. 1920 లో హరప్పా, మొహెంజొదారోలో జరిగిన తవ్వకాలు భారతదేశ చరిత్రలో ఒక కొత్త అధ్యాయానికి తెరతీసింది. ఈ మార్పులో చరిత్ర రచనల్లోనూ ఓ మార్పు

వచ్చింది. అప్పటివరకూ భారతదేశ చరిత్ర ఆర్యులతో మొదలైనట్లు భావించిన చరిత్రకారులు ఇప్పుడు దానిని తిరగరాయటం ప్రారంభించారు. హరప్పా నాగరికతను గురించి తెలుసుకునేందుకు 1920లో ప్రారంభించిన పరిశోధన ఇప్పటికీ కొనసాగటమే కాకుండా ఇంకా ఎన్నో కొత్త విషయాలను వెలుగులోకి తెస్తోంది.

## విస్తీర్ణం : స్థానం

పరిశోధనల ద్వారా సింధు నాగరికత విస్తీర్ణం చాలా పెద్దదని తెలుస్తోంది. ఆధునిక ప్రాదేశిక సరిహద్దులను పరిగణనలోకి తీసుకుంటే, ఆఫ్ఘనిస్తాన్ లోని కొన్ని ప్రాంతాలు పాకిస్తాన్ లోని పంజాబ్, సింధ్, బెలూచిస్తాన్, ఉత్తర-పశ్చిమ సరిహద్దు ప్రాంతం, భారతదేశంలోని జమ్మూ, హర్యానా, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయి. ఈ నాగరికత పరిధులు ఉత్తరాన మండా ప్రదేశం (జమ్మూ జిల్లా జమ్మూ-కాశ్మీర్), దక్షిణాన మాల్వాన్ (సూరత్ జిల్లా-గుజరాత్), పశ్చిమాన సుత్కాజెన్ - డోర్ (మక్రాన్ తీర ప్రాంతం - పాకిస్తాన్), తూర్పున ఆలంగీర్‌పూర్ (సహారన్‌పూర్ జిల్లా - ఉత్తర ప్రదేశ్) వరకు విస్తరించింది.

1922లో మొహెంజొదారో పట్టణాన్ని కనుగొన్న తరువాత ఆనాటి భారత పురావస్తు పరిశోధన విభాగం డైరెక్టర్ జనరల్ సర్ జాన్ మార్షల్ దీనిని 'సింధు నాగరికతగా' అభివర్ణించారు. సింధూ నాగరికతగా

వరకు రెండు కోణాల నుంచి నడిచింది. భౌగోళిక కోణం నుంచి సింధూ, రెండు నదుల పరీవాహకప్రాంతాలనుద్దేశించిన నాగరికత. అయితే సింధూనది లోయలోనే కాక పురాతన సరస్వతీ నదీ (నేటి ఘగ్గర్-హాక్రా) తీరాన కూడా హరప్పా నాగరికతకు చెందిన ప్రదేశాలు ఉండటంతో కొందరు చరిత్రకారులు దీనిని 'ఇండస్-సరస్వతి' లేదా 'సింధూ - సరస్వతి' నాగరికత అనే పదాన్ని సూచించారు. కాని సింధూ - సరస్వతి నాగరికతగా వ్యవహరించడం కూడా సహేతుకంగా నిర్ధారించలేము. సరస్వతి నది చిన్నది కనుక సరస్వతిని సింధూ నదితో కలిపి వ్యవహరించడం శాస్త్రీయంగా సమంజసమైనది కాదు. స్వాతంత్ర్యం తరువాత పురావస్తు పరిశోధనా భాగం దీనిని హరప్పా లేదా పరిణతి చెందిన హరప్పా - నాగరికతగా వ్యవహరించడానికి మొగ్గు చూపుతుంది. ఈ నాగరికతకు హరప్పా ప్రాంతం ముఖ్యమైనదని, హరప్పా సంస్కృతి కొన్ని వందల మైళ్ళు వ్యాపించిందని, కొన్ని వందల ప్రదేశాలు (1,022) లభించడం వల్ల దీనిని హరప్పా నాగరికత అని ఈనాటి చరిత్రకారులు పిలుస్తున్నారు.

## హరప్పా పురావస్తు పరిశోధనలో అభివృద్ధి

ఇంతటి సుదీర్ఘమైన హరప్పా నాగరికత చాలా కాలం వరకు మనకు తెలియని - చరిత్ర. ఈ నాగరికత వెలుగులోకి తెచ్చిన కథను మనము మూడు దశలుగా చెప్పుకోవచ్చు.